## DAY & DATE: THURSDAY, SEPTEMBER 17th, 2026

## Matter: Inauguration of First Year B.E. Classes, 2026

**As appeared in the Newspapers:**

**ANDHRA JYOTHI**

ABN ఆంధ్రజ్యోతి

# కఠోర శ్రమతోనే ఉత్తమ జీవనం

- వీరేశానంద సరస్వతి స్వామీజీ

**బెంగళూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు పట్టుదల, సాధించాలనే తపన, కఠిన పరిశ్రమలను అలవాటు చేసుకుంటే ఉత్తమజీవితం సాధ్యమని తుమకూరు రామకృష్ణ వివేకానంద ఆశ్రమ అధ్యక్షులు వీరేశానంద సరస్వతి స్వామిజీ అభిప్రాయపడ్డారు. బీఎస్ఎంఐటీలో బుధవారం ఇంజనీరింగ్ తరగతులను ప్రారంభించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థిదశలో ఆకర్షణలకు లోను కావడం సహజమని అది అవి జీవితంలో తాత్కాలికమేనని, శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. జీవితంలో ఎదిగేందుకు న్యాయం, అన్యాయం అనే రెండు మార్గాలు ఉంటాయని, న్యాయంవైపు వెళ్తేనే శాశ్వతంగా విజయం సాధించుకోవచ్చునన్నారు. ఐఫోన్ కొనివ్వలేదని ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఇదెక్కడి అర్థమన్నారు. పేదరికం శాపం కాదని, ఆ స్థాయినుంచి ముందుకు వెళ్లేందుకు యువ




**వీరేశానంద సరస్వతి స్వామీజీకి సన్మానం**

విద్యార్థులకు ఎన్నో మార్గాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎంఐటీ డిప్యూటీ డైరెక్టర్ జీఎం కృష్ణమూర్తి, ప్రొఫెసర్ టీజే రామమూర్తి, ట్రస్టీలు నారాయణరావు మానె, అశోక్ ఆర్ మానె, అడిషినల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్వై కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.